# ఆటోమిషన్ ప్రక్రియపై పట్టు సాధించాలి

**వేటపాలెం :** విద్యార్థులు ఆటోమిషన్ ప్రక్రియలో కీలకమైన ప్రోగ్రామబుల్ లాజిక్ కంట్రోలర్‌పై పట్టు సాధించాలని సీనియర్ సైంటిస్ట్ ఎస్‌కె ఖాసీమ్ అన్నారు. సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజీలో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో పీఎల్‌సీ, స్కాడాపై రెండు రోజుల వర్క్‌షాప్‌ను సోమవారం కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖాసీమ్ మాట్లాడుతు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకున్నప్పుడే ఉపాధి, ఉద్యోగావకాశాలు సొంతమవుతాయన్నారు. కార్యక్రమంలో అక్రిడిటేషన్స్ డైరక్టర్ డాక్టర్ సీఎస్ రావు, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ కే జగదీష్‌బాబు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్‌పీ రమణమూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.